# 5 నుంచి స్వచ్ఛదనం..పచ్చదనం


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట కలెక్టరేట్, ఆగస్టు 2: గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. ఈ నెల5 నుంచి 9వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహణపై శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్‌తో కలిసి పంచాయతీ, వైద్యారోగ్య శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరం చేసేందుకు ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలన్నారు. స్వచ్ఛదనం.. పచ్చదనం నిర్వహణకు గ్రామ, మున్సిపల్ వార్డు స్థాయిలో ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పెంపకం, పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. డీపీవో దేవకీదేవి, డీఆర్డీవో జయదేవ్‌ఆర్య, జిల్లా అటవీశాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయం మేరకే నిర్ణయం


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ శ్రీనివాస్‌రెడ్డి

గజ్వేల్, ఆగస్టు 2: స్టీల్ ఫ్యాక్టరీ విస్తరణలో భాగంగా ప్రజాభిప్రాయం మేరకే తుది నిర్ణయం తీసుకుంటామని అదనపు జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ప్రజ్ఞాపూర్ సమీపంలోని స్టీల్ ఫ్యాక్టరీ విస్తరణపై పీసీబీ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు తప్పక పాటిస్తామన్నారు. కార్యక్రమంలో పీసీబీ ఈఈ కుమార్ పరాగ్, ఆర్డీవో బన్సీలాల్, మర్కూక్ మాజీ ఎంపీపీ పాండుగౌడ్, నాయకులు బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం


వీరన్నపేటలో సంబురాలు చేసుకుంటున్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

చేర్యాల, ఆగస్టు 2 : ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ రావడంతో మండలంలోని వీరన్నపేటలో శుక్రవారం డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నాయకులు క్షీరాభిషేకం నిర్వహించి కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు కొండాపురం మధు మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ మూడు దశాబ్దాల పోరాటాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెద్దింటి రాకేశ్, సురేశ్, శివ, రాజు, నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత


బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఏర్పుల మహేశ్ తదితరులు

కొమురవెల్లి, ఆగస్టు 2 : మండల కేంద్రానికి చెందిన జంపాల గంగయ్య అనారోగ్యంతో గత సంవత్సరం దవాఖానలో చికిత్స పొందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన గంగయ్య విషయం బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఏర్పుల మహేశ్ అప్పటి ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకువెళ్లడంతో బాధితుడికి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.17,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకుడు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పుట్ట కనకరాజు, బొడిగం వంశీధర్‌రెడ్డి, జంపాల చందు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య

చేర్యాల, ఆగస్టు 2 : పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య చేసుకున్నది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన పుప్పాల వెంకటేశ్వర్లు వ్యవసాయంతో పాటు ఆటో నడపుకొంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. వెంకటేశ్వర్లు రోజువారీగా ఆటో తీసుకుని వెళ్లిపోగా, భార్య వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో అతడి మూడో కుమార్తె మహేశ్వరి (24) పురుగుల మందు తాగి శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడింది. దీనిని గమనించిన ఇరుగుపొరుగు వ్యక్తులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు చేర్యాల దవాఖానకు తీసుకువస్తున్న క్రమం లో మార్గమధ్యలో మహేశ్వరి మృతి చెందింది. ఎంసీఏ పూర్తి చేసి ఇటీవల ఉద్యోగం సైతం సాధించిన మహేశ్వరికి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని స్వరాజ్‌పేటకు చెందిన కానిస్టేబుల్‌తో పెండ్లి నిశ్చయం అయినట్లు గ్రామస్తులు తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.

# పేద విద్యార్థులకు సాయం


విద్యార్థులకు షూబాక్స్‌లు అందజేస్తున్న రిటైర్డు ఉపాధ్యాయురాలు సంధ్యావళి

హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 2: చదువుకునే పేద విద్యార్థులకు సహాయం అందించే గొప్ప వ్యక్తి రిటైర్డు ఉపాధ్యాయురాలు మురికి సంధ్యావళి అని పలువురు కొనియాడారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 185మంది విద్యార్థులకు శుక్రవారం మురికి చంద్ర మౌళి జ్ఞాపకార్థం 40వేల విలువైన బూట్లను అందజేశారు. మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, పాఠశాల చైర్‌పర్సన్ శీలం సంధ్య, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం సదాశివరెడ్డి, బాలికల పాఠశాల హెచ్‌ఎం వెంకటయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం లింగయ్యానాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల హక్కుల కోసం పోరాడుదాం


సమావేశంలో మాట్లాడుతున్న కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ రమణ

కొమురవెల్లి, ఆగస్టు 2 : గీత కార్మికుల హక్కుల కోసం పోరాడుదామని కల్లు గీత కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ. రమణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పద్మశ్రీ గార్డెన్‌లో తాళ్లపల్లి రాజుగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.అంతకుముందు కొమురవెల్లిలో పోలీస్ బొమ్మ చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి సభాస్థలి వరకు ర్యాలీగా చేరుకున్నారు. జిల్లా అధ్యక్షుడు కోహెడ కొమురయ్య, జిల్లా కార్యదర్శి అరుణ్‌కుమార్, జనగామ జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య, గీత కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# జూదం స్థావరంపై పోలీసుల దాడి

ములుగు, ఆగస్టు 2 : జూదం స్థావరంపై పోలీసులు దాడి చేసి తొమ్మిది మం దిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ములుగు మండల పరిధిలోని క్షీరసాగర్‌కు చెందిన బొడ్డు నర్సింహులు, బోయినిపల్లికి చెందిన గడ్డం ప్రవీణ్‌యాదవ్ క్షీరసాగర్‌లో నిర్వహిస్తున్న జూదం స్థావరంపై గురువారం రాత్రి పోలీసులు దాడి చేసి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 67920 నగదు, 10 సెల్‌ఫోన్లు, నాలుగు బైక్‌లు, 3 కార్లు స్వాధీనం చేసుకున్నారు.

**సిద్దిపేటలో..**

సిద్దిపేట టౌన్,ఆగస్టు2 : జూదం స్థావరంపై టాస్క్‌ఫోర్స్,వన్‌టౌన్ పోలీసులు ఏకకాలంలో దాడి చేసి 11 మందిపై కేసు నమెదు చేశారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం..సిద్దిపేట శ్రీనగర్ కాలనీలోని ఓ ఇంట్లో జూదం ఆడుతున్నారనే నమ్మదగిని సమాచారం వచ్చిందన్నారు. ఈ మేరకు పోలీస్ సిబ్బందితో వెళ్లి దాడి చేశామన్నారు. జూదం ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.15,580, తొమ్మిది ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.


మద్దూరు(ధూళిమిట్ట): సర్పంచులను అరెస్టు చేసిన ఏఎస్సై జగదీశ్వర్


దుబ్బాక: దుబ్బాక పోలీసు స్టేషన్‌లో మాజీ సర్పంచులు


సిద్దిపేట: హైదరాబాద్‌లో పోలీసులు అరెస్టు చేసిన మాజీ సర్పంచులు

# సర్కారుపై మాజీ సర్పంచుల కన్నెర్ర

పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచులు సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సచివాలయం ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచులను జిల్లా వ్యాప్తంగా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పులు తీసుకువచ్చి ప్రభుత్వ పనులు చేశామని, తమకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

- సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, ఆగస్టు 2


కొండపాక(కుకునూరుపల్లి) : కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఉమ్మడి కొండపాక మండల మాజీ సర్పంచులు


మిరుదొడ్డి: భూంపల్లి పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచులు


సిద్దిపేట: చిన్నకోడూరు పోలీస్ స్టేషన్‌లో మాజీ సర్పంచులు

# చేర్యాలలో వన మహోత్సవం


చేర్యాలలో మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపరాణి

చేర్యాల, ఆగస్టు 2 : మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డుల్లో శుక్రవారం వన మహోత్సవం, డ్రై డేను మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణీశ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డుల్లో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పారిశుధ్య పనులు కొనసాగించారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజీవ్‌రెడ్డి, మేనేజర్ జె. ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాలలు ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాలి


సమావేశంలో మాట్లాడుతున్న మాలల ఐక్య కార్యాచరణ బాధ్యులు

సిద్దిపేట టౌన్, ఆగస్టు 2 : మాలలు ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాలని మాలల ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా బాధ్యులు కోదాది శ్రీనివాస్, సత్యనారాయణ,ఎల్లేశ్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకమని, పార్లమెంట్ విధివిధానంతో కూడినది కాదని మాల, మాదిగల ఐక్యతను దెబ్బతీసే రాజకీయ శకుల ఎత్తుగడలని మండిపడ్డారు.క్లిష్ట సమయంలో ఐక్య పోరాటానికి సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో దేవయ్య, శ్రీరాములు, నర్సింహులు, బాబు,రాజు, నర్సింహ, రూపేశ్,శంకర్,యాదగిరి,రాజేందర్,కనకయ్య,సతీశ్ పాల్గొన్నారు.

# వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం

హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 2: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు సంపూర్ణ న్యాయం జరుగుతున్నదని, ఇందుకోసం కృషిచేసిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనేక పోరాటల ఫలితంతోనే ఎస్సీవర్గీకరణ సాధ్యమైందని బీజేపీ ఎస్సీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతిధి బత్తుల శంకర్ అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వీరాచారి, భూశంకరాచారి, తగరం లక్ష్మణ్, రామ్‌ప్రసాద్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నాయకుల సంబురాలు


ధూళిమిట్టలో సంబురాలు జరుపుకొంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 2 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ధూళిమిట్ట మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సుందరగిరి భాస్కర్ ఆధ్వర్యంలో స్వీట్లు పంచుకొని సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కనకస్వామి, కుమార్, గద్దల మహేందర్, పరశురాములు పాల్గొన్నారు.

**మద్దూరులో..**

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ లద్నూర్ మాజీ సర్పంచ్ రామడుగు బాలరాజు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి వివిధ రాజకీయపార్టీల నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు పుల్లూరి రాజు, చిలుక చంద్రం, కొమ్ము భాస్కర్, అందె మహేందర్, లింగంపల్లి సుమన్ ఎర్రబచ్చుల శ్రీకాంత్, బాలరాజు పాల్గొన్నారు.

**అర్జున్‌పట్లలో..**

చేర్యాల మండలంలోని అర్జున్‌పట్లలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు సింగపాక బాబు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ సింగపాక కుమార్ పాల్గొన్నారు.

**బెజ్జంకిలో..**

బెజ్జంకి, ఆగస్టు 2: ఎస్సీ వర్గీకరణపై సుంప్రీకోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో మండలంలోని గూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తు సంబురాలు చేసుకొన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మానవ తప్పిదాలతోనే ప్రమాదాలు

సిద్దిపేట టౌన్,ఆగస్టు 2 : మానవ తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు.సిద్దిపేట ప్రభుత్వ బాలుర పాఠశాలలో శుక్రవారం రోడ్డు,ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధలను తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,ఎస్సై గోపాల్‌రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల వైఖరేంటో చెప్పాలి

■ సిద్దిపేటకు వస్తే నిధులతో రావాలి ■ రాజీనామాలు బీఆర్‌ఎస్‌కి కొత్త కాదు..


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 2: సిద్దిపేటకు ఎవరైనా రావచ్చని.. కానీ సిద్దిపేట నియోజకవర్గంలో ఆగిపోయిన నిధులను తీసుకువస్తే తాము కూడా సంతోషిస్తామని మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, మాజీ ఏఎంసీ చైర్మన్ పాల సాయిరామ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు అన్నారు. సిద్దిపేటలో నిర్మాణంలో ఉన్న వెటర్నరీ కాలేజీని కొండగల్‌కు తరలించడంపై స్థానిక కాంగ్రెస్ నాయకుల వైఖరేంటో చెప్పాలని బీఆర్‌ఎస్ నాయకులు సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిద్దిపేట అభివృద్ధిని ఓర్వలేని వారే ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని.. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లా కేంద్రంలో నిర్మించిన మెడికల్ కళాశాలకు నిధులు తీసుకురావాలని..కాంగ్రెస్ నేత మైనంపల్లి హనుమంతరావుకు సూచించారు. రంగనాయకసాగర్ వద్ద టూరిజం అభివృద్ధి, కోమటిచెరువుపై శిల్పారామం వంటి పనులు మధ్యలోనే ఆగిపోయాయని వాటికి నిధులు తీసుకువచ్చి మాట్లాడాలన్నారు. రాజీనామాలు బీఆర్‌ఎస్ పార్టీకి, హరీశ్‌రావుకు కొత్త కాదని.. తెలంగాణ ఉద్యమంలో చాలా సార్లు పదవులకు రాజీనామా చేసిన చరిత్ర తమదన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పిన విధంగా ఆరు గ్యారెంటీలు, ఎలాంటి కోతలు లేకుండా రుణమాఫీ అమలు చేస్తే ఇప్పటికైనా రాజీనామాకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. మైనంపల్లి ఏ హోదాతో సిద్దిపేటకు వస్తున్నారో స్థానిక కాంగ్రెస్ నాయకులు చెప్పాలన్నారు. జాతీయ స్థాయిలో సిద్దిపేట ఎంతో కీర్తి గడించిందని.. ఎన్నో నియోజకవర్గాలకు సిద్దిపేట ఆదర్శమన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకుడు భూపేశ్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సిద్దిపేట,ఆగస్టు 2 : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ ప్రేరణ అన్నారు. శుక్రవారం వికాస్ హైస్కూల్‌లోని హాస్టల్‌ను పరిశీలించా రు. వసతి గృహంలో గదులు, వంటగదిని పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడు తూ వర్షపు నీటిని నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థులకు ఎక్కువ రోజులు నిల్వ ఉంచిన పదార్థాలు పెట్టకూడదన్నారు. అంతకు ముందు మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలకు నీటిని పట్టారు. మున్సిపల్ కార్యాలయంలో శానిటరీ జవాన్లు, ఇన్‌స్పెక్టర్లతో సమావేశం నిర్వహించి పట్టణంలో ఎక్కడ కూడా అపరిశుభ్రత లేకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వనిత, సతీశ్, మాధవి పాల్గొన్నారు.

# ట్యాంకులను శుభ్రంగా ఉంచుకోవాలి


వర్షపునీటిని పారబోస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 2: తాగునీటిని అందించే ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేందుకు అధికారులు కృషిచేయాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని 10 వార్డులో శుక్రవారం డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్ గోవిందు రవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలఎల్లం, ఎన్విరాన్‌మెంట్ మేనేజర్ రవికుమార్, వార్డు అధికారి కల్యాణి, మెప్మా ఆర్పీ పద్మ, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి


నీటినిల్వను తొలగిస్తున్న చైర్మన్ రాజమౌళి

గజ్వేల్, ఆగస్టు 2: ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ముట్రాజ్‌పల్లిలో పర్యటించిన సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటినిల్వ చేయడం ద్వారా బ్యాక్టీరియా వ్యాపించి ప్రమాదకరమైన వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నర్సయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

గజ్వేల్, ఆగస్టు 2: ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ అందేలా చూడాలని లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీహరిబాబు అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా బ్యాంకుల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి మాతకు ప్రత్యేక పూజలు

సిద్దిపేట టౌన్,ఆగస్టు 2 : ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని సిద్దిపేట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం కూరగాయలతో శాకంబరీమాతగా అమ్మవారిని ప్రత్యేకంగా అలకరించారు.అనంతరం అమ్మవారికి పూజలు చేసి పారాయణాన్ని పఠించారు.క్లబ్ అధ్యక్షురాలు వాణి,శైలజ, వెంకటలక్ష్మి,రమ్య,చంద్రకళ పాల్గొన్నారు.


## సమస్యలు పరిష్కరించాలి

సిద్దిపేట టౌన్,ఆగస్టు 2 : సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం సిద్దిపేట ఓయూ పీజీ కళాశాల విద్యార్థులు ఆందోళన చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ.. పీజీ కళాశాలలో హాస్టల్ విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘం నేతలు పాల్గొన్నారు.

## బహుమతులు అందజేత

సిద్దిపేట టౌన్,ఆగస్టు 2 : ప్రజారవాణా ఆర్టీసీ డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళల కోసం ఏర్పాటు చేసిన లక్కీడిప్ బాక్స్‌లను సెక్యూరిటీ సమక్షంలో శుక్రవారం డ్రా తీశారు.అనంతరం డ్రాలో విజేతలుగా ఎంపికైన అద్విక, సౌమ్య,పుష్పలకు ఆర్టీసీ డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

## ఎర్త్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం


సభ్యులను అభినందిస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఆగస్టు 2 : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎర్త్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండలం భూంపల్లి జడ్పీ పాఠశాలలో శుక్రవారం ఎర్త్ ఫౌండేషన్ స్కిల్క్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డెయిరీ యూనిట్ లబ్ధిదారులకు శిక్షణ

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 2: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి పథకానికి ఎంపికైన డెయిరీ యూనిట్ లబ్ధిదారులకు మేలు రకమైన పాడిగేదెల ఎంపిక కోసం మద్దూరు మండల కేంద్రంలోని జాగృతి మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం మద్దూరు పశు వైద్యాధికారి హరికిషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో వీఏఎస్ నవీన్, వీఏ పర్వయ్య, మహిళా సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మూగజీవికి చికిత్స

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 2 : సిద్దిపేట పట్టణ శివారులోని రంగధాంపల్లి రాజీవ్ రహదారిపై శుక్రవారం గుర్తు తెలియని వాహనం ఆవును ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యా యి. అటుగా వెళ్తున్న సిద్దిపేట త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ గమనించి స్థానికుల సహాయంతో ఆవును రోడ్డు పక్కకు తీసుకెళ్లి వెటర్నరీ వైద్యుడిని పిలిపించి వైద్యం చేయించి యజమానికి అప్పగించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన స్థానిక యువతను సీఐ అభినందించారు.

## పోరాటాల ఫలితమే వరదకాల్వ, రిజర్వాయర్

హుస్నాబాద్, ఆగస్టు 2: సీపీఐ చేసిన పోరాటాల ఫలితమే వరద కాలువ, గౌరవెల్లి రిజర్వాయర్ నిర్మాణమని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన గౌరవెల్లి రిజర్వాయర్, వరద కాల్వ సాధన గురించి వివరించారు. సీపీఐ పోరాటాలు, ప్రజా ఉద్యమాలను గుర్తించిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2007లో గౌరవెల్లి రిజర్వాయర్‌కు శంకుస్థాపన చేశారన్నారు. అప్పటి నుంచి పనులు కొనసాగుతున్నప్పటికీ బీఆర్‌ఎస్ సర్కారు హయాంలో రిజర్వాయర్ సామర్థ్యం పెంచి పనులు చేసినా కాల్వ పనులు ప్రారంభం కాలేదన్నారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వినతి పత్రాలు సమర్పించామని, కాల్వ నిర్మాణానికి ప్రభుత్వం రూ.437 కోట్లు కేటాయించిందని తెలిపారు.

## బీఆర్‌ఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం


విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేస్తున్న కొమురవెల్లి ఎస్సై రాజుగౌడ్

కొమురవెల్లి, ఆగస్టు 2 : బీఆర్‌ఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని కొమురవెల్లి ఎస్సై రాజుగౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కిష్టంపేట ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగులను బీఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజేందర్‌రెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

## గణిత సామర్థ్యాల సాధనకు కృషి చేయాలి

చేర్యాల, ఆగస్టు 2 : విద్యార్థుల్లో గణిత సామర్థ్యాల సాధనకు గణిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చేర్యాల, మద్దూరు నోడల్ అధికారులు ఆర్. కిష్టయ్య, జి.వరదరాజు కోరారు. శుక్రవారం మండలంలోని గణిత ఉపాధ్యాయుల సమావేశం మండలంలోని ఆకునూరు స్కూల్ కాంప్లెక్స్‌లో జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ గణిత ఫోరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షురాలిగా ఆకుల మేఘమాల, ప్రధాన కార్యదర్శిగా ఎం.చంద్రశేఖర్‌శర్మ, ట్రెజరర్‌గా ఎల్.బ్రహ్మారెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా ఎం.అయిలయ్య ఎన్నికయ్యారు.సబ్జెక్ట్ కోఆర్డినేటర్లుగా రాకేశ్‌రెడ్డి, లింగాచారితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా ప్రైవేట్ స్కూళ్లు

చేర్యాల, ఆగస్టు 2 : మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్నారని సీపీఎం పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలో ఎలాంటి వసతులు లేవని, కనీసం పార్కింగ్, గ్రౌండ్ తదితర సౌకర్యాలు లేవన్నారు.ప్రైవేట్ పాఠశాలల బస్సులకు ఫిట్‌నెస్ లేదని తెలిపారు. సమావేశంలో నాయకులు ఇప్పకాయల శోభ, పోలోజు శ్రీహరి, దర్శనం రమేశ్, బోయిని మల్లేశం, రాళ్లబండి చందు, ఆముదాల రంజిత్‌రెడ్డి, ఎర్రబోసు అశోక్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు తీరని అన్యాయం

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఆగస్టు 2 : ఎస్సీ వర్గీకరణ వల్ల మాల జాతికి తీరని అన్యాయం జరుగుతుందని మాల మహానాడు మండల అధ్యక్షుడు దార స్వామి అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా శుక్రవారం మిరుదొడ్డిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు పునరాలోచించి ఎస్సీ వర్గీకరణ పై నిర్ణయం మరోసారి ప్రకటించాలని కోరారు.

## తల్లిపాలే పిల్లల ఆరోగ్యానికి శ్రేష్ఠం

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 2: పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలే శ్రేష్ఠమని మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవ్‌జాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. టీచర్ జ్యోతి, ఆశ కార్యకర్తలు కనకలక్ష్మి, కవిత పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 2: ఇటీవల అకాల మరణం చెందిన బత్తుల మల్లయ్య కుటుంబానికి వార్డుకు చెందిన పలువురు ఆర్థికసాయ అందించి చేయూతగా నిలిచారు. మల్లయ్య కుటుంబానికి రూ.8, వేల ఆర్థికసాయాన్ని శుక్రవారం అం దించి అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. దళితసంఘాల జేఏసీ చైర్మన్ బత్తుల చంద్రమౌళి, వార్డు కౌన్సిలర్ బొజ్జ హరీశ్, కొమురయ్య, రవి, గడిపె బాలు, అంతయ్య, పరశురాములు పాల్గొన్నారు.


మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న దళితసంఘాల నాయకులు